మీ వార్త మాకు పంపండి: 92949 92992

12.06.2024 | కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, సిరిసిల్ల

సంపుటి 01 | సంచిక 61

TELANGANA CAPITAL EVENING EDITION

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

సాయంకాల పత్రిక | www.telanganacapitalnews.com | పేజీలు 6




# కాంగ్రెస్ వైపు..?

# మేయర్ చూపు


మిగతా 2


## పార్టీ మారేందుకు సిద్ధమైన సునీల్ రావు

(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

నగర ప్రథమ పౌరుడు.. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ వై.సునీల్ రావు పార్టీ మారబోతున్నారా..? బీఆర్ఎస్‌ను వీడి ఆయన కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారా..? ఆ దిశగా సునీల్ రావు ప్రయత్నాలు సాగిస్తున్నారా..? అంటే జిల్లా కేంద్రంలో అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఓ వైపు ముంచుకొస్తున్న అవిశ్వాసం.. మరోవైపు అంధకారం అవుతున్న పార్టీ భవిష్యత్.. వెరసి తన భవిష్యత్ కోసం వేటలో పడినట్లుగానే సమాచా రం అందుతోంది. ఇప్పటికే ఆయనపై ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు మేయర్ ప్రయత్నిస్తున్నా.. తీసుకునేందుకు ఆ పార్టీ ముఖ్యనేతలు సిద్ధంగా ఉన్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా.. ఇప్పటికే చాలా వరకు నగర కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకు న్నారు. ఇప్పుడు మేయర్ సైతం ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తుండడం గమనార్హం.

- అవిశ్వాసం అంశం తెరపైకి రావడంతో కీలక నిర్ణయం
- పదవి లేకుంటే భవిష్యత్ అంధకారమని ఆలోచన
- ముందే జాగ్రత్త పడుతున్న ప్రథమ పౌరుడు
- ఇప్పటికే ఆయనపై ఎన్నో అవినీతి ఆరోపణలు
- స్మార్ట్ సిటీ నిధులు పంచుకున్నారని విమర్శలు
- కాంగ్రెస్ పార్టీలోకి అంత ఈజీగా ఎంట్రీ లభించేనా..?
- మంత్రి పొన్నం చేతిలో మేయర్ భవితవ్యం

ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరిన పలువురు కార్పొరేటర్లు



(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటించింది. ఆ నామినేటెడ్ పదవులు కాస్త జిల్లా కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి రాజేసింది. అధిష్టానం ప్రకటించిన పదవులు నేతల మధ్య చిచ్చు రేపాయి. మొదటి నుంచి పార్టీని పట్టుకొని ఉన్న తమకు పదవులు వరిస్తాయని ఆశపడిన వారి పేర్లు జాబితాలో లేకపోవడంతో ఇప్పటికీ అసహనంతో ఉన్నారు. ఈ విషయమై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ ద్వారా, కాంగ్రెస్ అధిష్టానం వద్దకు నేరుగా వెళ్లి ఇప్పటికే చాలా మంది జిల్లా నేతలు ఫిర్యాదు చేశారు. వారిలో ముఖ్యంగా టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అధిష్టానానికి లేఖ రాయగా.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ గతంలో ఏకంగా హైదరాబాద్‌కు వెళ్లి సీఎంను, అధిష్టానం ముఖ్యనేతలను కలిసి ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. మరోవైపు.. కార్పొరేషన్ పదవుల విషయంలో జిల్లా మంత్రిని అయిన తనకు తెలియకుండా.. ఇతర జిల్లా నేతలు చక్రం తిప్పడంపై మంత్రి పొన్నం కాంగ్రెస్ పెద్దలపై గుస్సా అయ్యారు.


5


# ఉండేనా.. ఊడేనా..?

TELANGANA CAPITAL EXCLUSIVE

- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి తప్పని గండం
- సుడా చైర్మన్ పదవిపై సర్వత్రా ఉత్కంఠ
- నియామకం చేసినా జీవో ఇవ్వని ప్రభుత్వం
- కోమటిరెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న పొన్నం

# తెలంగాణ క్యాపిటల్ 2

www.telanganacapitalnews.com

కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల | బుధవారం 12 మే 2024


## తెలుసుకుందాం

### భూమి నుంచి పైకి పోయే కొద్దీ వేడి తగ్గుతూ ఉంటుంది. ఎందువల్ల?

సూర్యకిరణాలు వాతావరణం గుండా ప్రయాణించి భూమిని చేరుతాయనేది తెలిసిందే. వాతావరణంలోని గాల్లోంచి కిరణాలు ప్రయాణించినప్పటికీ గాలి స్వల్పశోషణం (%జూశీశీతీ ఖఎంశీతీఎవతీ%) కాబట్టి, వాటిలోని వేడిని అంతగా గ్రహించలేదు. గాలి కంటే భూమి వేడిని ఎక్కువగా గ్రహిస్తుంది. భూమి వేడెక్కడం వల్ల దానిని అంటిపెట్టుకున్న గాలి ఉష్ణోగ్రత పెరుగుతుంది. అలా వేడెక్కిన గాలి సాంద్రత తగ్గుతుంది. దాంతో ఆ గాలి తేలికయి భూమి నుంచి ఎత్తుకు ప్రయాణిస్తుంది. భూమి నుంచి ఎత్తుకు వెళ్లే కొలదీ వాతావరణ పీడనం తగ్గుతుంది. అందువల్ల ఆ ప్రాంతంలోకి వెళ్లిన వేడిగాలి అక్కడ వ్యాకోచిస్తుంది. ఏ వాయువైనా వ్యాకోచిస్తే దాని ఉష్ణోగ్రత తగ్గుతుంది కాబట్టి అక్కడకు వెళ్లిన గాలి చల్లబడుతుంది. ఈ విధంగా భూమి నుంచి పైపైకి పోయే గాలి ఉష్ణోగ్రత ప్రతి కిలోమీటరుకు 9 డిగ్రీల సెంటిగ్రేడు వరకు తగ్గుతుంటుంది. అందువల్లనే వేసవి కాలంలో ఎత్తుగా ఉండే ప్రదేశాల్కెన ఊటీ, డార్జిలింగ్ లాంటి పర్వత ప్రదేశాలలో వాతావరణం చల్లగా ఉంటుంది. కానీ భూమి నుంచి 40 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఎత్తుకు వెళితే అక్కడ మళ్లీ వేడిగానే ఉంటుంది. ఎందుకంటే భూమి ద్వారా వేడెక్కి పైకి వెళుతూ వ్యాకోచించి చల్లబడే గాలి అంత ఎత్తుకు చేరుకోలేదు.

(సేకరణ : తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి)




## 14న రామడుగు మండల సమావేశం

**ఎంపీటీసీలకు చివరి సర్వసభ్య సమావేశం**

**జూన్ 4తో ముగియనున్న ఎంపీటీసీల పదవీకాలం**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** జూలై 4వ తేదీన ఎంపీటీసీల పదవీకాలం ముగుస్తుండడంతో జూన్ 14న రామడుగు మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు మండల పాలన అధికారిని రాజేశ్వరి తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొంటారు. అలాగే ఎంపీటీసీలకు చివరి సర్వసభ్య సమావేశం కావడంతో గ్రామాలలో ఉన్న సమస్యలపై చర్చించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో స్పెషల్ అధికారుల పాలన పై ఎంపీటీసీలు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తున్నది. దీనిని అదునుగా తీసుకున్న కొంతమంది అధికారులు సర్వసభ్య సమావేశం రోజు డుమ్మా కొడుతున్నట్లు తెలుస్తుంది.

# కాంగ్రెస్ వైపు.. మేయర్ చూపు..!

- పార్టీ మారేందుకు సిద్ధమైన సునీల్ రావు
- అవిశ్వాసం అంశం తెరపైకి రావడంతో కీలక నిర్ణయం
- పదవి లేకుంటే భవిష్యత్ అంధకారమని ఆలోచన
- ముందే జాగ్రత్త పడుతున్న ప్రథమ పౌరుడు
- ఇప్పటికే ఆయనపై ఎన్నో అవినీతి ఆరోపణలు
- స్మార్ట్ సిటీ నిధులు పంచుకున్నారని విమర్శలు
- కాంగ్రెస్ పార్టీలోకి అంత ఈజీగా ఎంట్రీ లభించేనా..?
- మంత్రి పొన్నం చేతిలో మేయర్ భవితవ్యం
- ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరిన పలువురు కార్పొరేటర్లు



**(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)** నగర ప్రథమ పౌరుడు.. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ వై.సునీల్ రావు పార్టీ మారబోతున్నారా..? బీఆర్ఎస్‌ను వీడి ఆయన కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారా..? ఆ దిశగా సునీల్ రావు ప్రయత్నాలు సాగిస్తున్నారా..? అంటే జిల్లా కేంద్రంలో అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఓ వైపు ముంచుకొస్తున్న అవిశ్వాసం.. మరోవైపు అంధకారం అవుతున్న పార్టీ భవిష్యత్.. వెరసి తన భవిష్యత్ కోసం వేటలో పడినట్లుగానే సమాచారం అందుతోంది. ఇప్పటికే ఆయనపై ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు మేయర్ ప్రయత్నిస్తున్నా.. తీసుకునేందుకు ఆ పార్టీ ముఖ్యనేతలు సిద్ధంగా ఉన్నారా..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కాగా.. ఇప్పటికే చాలా వరకు నగర కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక ఇప్పుడు మేయర్ సైతం ఆ దిశగా ప్రయత్నాలు సాగిస్తుండడం గమనార్హం.

### స్మార్ట్ సిటీ నిధుల గోల్‌మాల్

కరీంనగర్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీగా ఎంపికైనప్పటి నుంచి కేంద్రం నుంచి దాదాపు వెయ్యి కోట్లకు పైగా నిధులు వచ్చాయి. అలాగే.. ముఖ్యమంత్రి ఫండ్ కింద వందలాది కోట్లు వచ్చాయి. మొత్తంగా సుమారు రూ.1,500 కోట్లకు పైగానే నిధులు వచ్చినట్లు సమాచారం. అయితే.. వీటన్నింటినీ ఖర్చు చేయకుండా అవినీతికి పాల్పడ్డారని మేయర్, కార్పొరేటర్లపై ఆరోపణలు ఉన్నాయి. కేంద్రం, రాష్ట్రం నుంచి వచ్చిన నిధులన్నింటినీ సక్రమంగా ఖర్చు చేస్తే నగరం మరింత అభివృద్ధి చెందేది అనే భావన ప్రజల్లో ఉంది. వచ్చిన నిధులను కార్పొరేటర్లు, మేయర్ కలిసి పంచుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాదు.. స్మార్ట్ సిటీ పనులను కాంట్రాక్ట్ తీసుకున్న కాంట్రాక్టర్ మేయర్‌కు ఓ భారీ విల్లాను సైతం నిర్మించి గిఫ్ట్‌గా ఇచ్చినట్లుగా అప్పట్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అటు ఏదైనా శంకుస్థాపనలకు, అభివృద్ధి పనుల కోసం మేయర్ హాజరు కావాలని కోరితే అందులోనూ పర్సంటేజీలు కోరుతారనే టాక్ ఉంది. 'కొబ్బరి కాయ కొట్టాలంటే కమీషన్ ఇవ్వాల్సిందే..' అన్నది ఆయన నైజం అని చాలా మంది ఆరోపిస్తున్నారు. వీటన్నింటి నేపథ్యంలో మేయర్ సునీల్ రావును కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుంటారా అనే సందిగ్ధం నెలకొంది.

### రేపో ఎల్లుండో అవిశ్వాసం..?

మరోవైపు.. ఇటీవలే బీఆర్ఎస్‌కు చెందిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దాంతో ఇన్నాళ్లు ఒక్క కార్పొరేటర్ కూడా లేని పార్టీకి.. ఇప్పుడు కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు సంఖ్యా బలం పెరిగింది. ఈ క్రమంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగానే మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు సిద్ధం అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతున్నట్లు సమాచారం. అవిశ్వాసం ప్రచారం నేపథ్యంలో ముందు జాగ్రత్తగా మేయర్ సైతం కాంగ్రెస్ పక్షాన చేరేందుకు సిద్ధపడుతున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసం పెట్టక ముందే కాంగ్రెస్ పార్టీలో చేరితే తన మేయర్ పదవిని కాపాడుకోవచ్చని దీర్ఘాలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.

### మంత్రి పొన్నంపైనే ఆశలు

ఇప్పటికే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలో ఎన్నో అవినీతి అక్రమాలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. చాలా మంది కార్పొరేటర్లు భూ దందాలు.. కబ్జాలకు పాల్పడినట్లుగా కేసులు సైతం నమోదయ్యాయి. కొందరు జైలుకు సైతం వెళ్లారు. అయితే.. వీరికి మేయర్ సపోర్టు కూడా ఉన్నట్లుగా ప్రచారం ఉంది. ఈ క్రమంలో ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మేయర్ కాంగ్రెస్ పార్టీలోకి రావాలని అనుకుంటున్నా.. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయనకు వెల్ కం చెప్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇప్పటికే మేయర్ చేరికపై చర్చలు సైతం జరిగినట్లుగా సమాచారం. ఒకవేళ మేయర్ పార్టీలోకి వస్తానంటే కాంగ్రెస్ పార్టీ సెకండ్ కేడర్ లీడర్లు వ్యతిరేకిస్తున్నట్లుగా సమాచారం. దీంతో మంత్రి సైతం ఎటువంటి నిర్ణయం తీసుకోలేని పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజలు ఎంతో నమ్మకంతో పట్టం గడితే.. మళ్లీ ఇలాంటి అవినీతిపరులను పార్టీలో చేర్చుకోవడం వల్ల ఉన్న మైలేజీ పోతుందని మంత్రికి వివరించినట్లుగా సమాచారం.

### ఆరు నెలల్లో ఎన్నికలు..!

ప్రస్తుతం కార్పొరేషన్ పాలకవర్గం గడువు ఈ ఏడాది డిసెంబర్‌తో ముగియనుంది. అంటే సరిగా ఆరు నెలల్లోనే మున్సిపల్ ఎన్నికలు సైతం రాబోతున్నాయి. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కార్పొరేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా ఇప్పటికే ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టారు. పది మందికి పైగా కార్పొరేటర్లు ఇప్పటికే కాంగ్రెస్ గూటికి చేరారు. మరికొద్ది రోజుల్లో మరికొంత మంది కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. అయితే.. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చాలా మంది కార్పొరేటర్లు ఆసక్తి చూపుతున్నా.. మంత్రి మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇష్టం వచ్చినట్లుగా చేర్చుకొని తదుపరి విమర్శలు ఎదుర్కోవడం ఎందుకని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.



## వాహనాలను తప్పించబోయి లారీ బోల్తా

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, రామడుగు:** రామడుగు మండలం దేశరాజు పల్లి గ్రామం శివారులో భారీ లోడింగ్‌తో వస్తున్న లారీ ఉదయం కరీంనగర్ వెళ్తున్న సమయంలో వాహనాలను తప్పించబోయి అదుపుతప్పి లోయలో పడింది. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, గంభీరావుపేట:** కామారెడ్డి జిల్లా పెద్ద మల్లారెడ్డి మండలం మల్లె పల్లెకు చెందిన షేక్ అబ్దుల్, సయ్యద్ చాంద్ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనం పై ఇంటర్వ్యూ కోసం వెళ్తున్నారు. అటుగా వేగంగా వస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన డీసీఎం వ్యాను రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అడవి ప్రాంతంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు యువకులు అక్కడికి అక్కడే దుర్మరణం చెందారు. డీసీఎం వ్యాన్ డ్రైవర్ పరారీలో ఉన్నట్టు తెలిసింది. ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



## చరిత్రలో ఈరోజు (జూన్ 13, గురువారం)

**సంఘటనలు**

**1893:** మొదటి మహిళల గోల్ఫ్ ఛాంపియన్‌షిప్ రాయల్ లీథం అనే చోట నిర్వహించబడింది.

**1954:** సుమారు రెండు శతాబ్దాల ఫ్రెంచిపాలన నుండి యానాం విమోచనం చెందింది.

**1974:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు పశ్చిమ జర్మనీలో ప్రారంభమయ్యాయి.

**1982:** ప్రపంచ కప్ ఫుట్‌బాల్ పోటీలు స్పెయిన్లో ప్రారంభమయ్యాయి.

**జననాలు**

**1831:** ప్రముఖ భౌతిక, గణిత శాస్త్రవేత్త జేమ్స్ క్లర్క్ మాక్స్‌వెల్లననం (మ. 1879)

**1889:** సాలార్‌జంగ్ మ్యూజియంప్రధాన సేకరణ కర్త మీర్ యూసుఫ్ అలీఖాన్ (మూడవ సాలార్‌జంగ్) జననం. (మ. 1949).

**1896:** కిరికెర రెడ్డి భీమరావు, తెలుగు, కన్నడ భాషలలో కవిత్వమల్లినవాడు. (మ. 1964)

**1909:** ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ జననం (మ. 1998).

**1930:** మార్పు బాలకృష్ణమ్మ, ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా పనిచేశారు. (మ. 2013)

**1937:** డా.రాజ్ రెడ్డి, ఒక కంప్యూటర్ శాస్త్రవేత్త మరియు టూరింగ్ అవార్డు గ్రహీత, కంప్యూటర్ సైన్సు మరియు కృత్రిమ మేధస్సు పై ఖ్యాతి గడించాడు.

**1965:** మణీందర్ సింగ్, భారత క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు.

**మరణాలు**

**1719:** రఫీయుల్ దర్జత్, భారతదేశపు 10వ మొఘల్ చక్రవర్తి. (జ. 1699)

**1962:** కప్పగల్లు సంజీవమూర్తి, ఉపాధ్యాయుడు, రచయిత. (జ. 1894)

**2013:** తరిట్ల ధర్మారావు, మధ్యప్రదేశ్ ఇండస్ట్రియల్ బోర్డు కమీషనర్ గా పనిచేసారు.

(సేకరణ : తెలంగాణ క్యాపిటల్, బెజ్జంకి)

# పాడి కౌశిక్ రెడ్డి కాదు.. పాడె కౌశిక్ రెడ్డి



**బ్లాక్ మెయిల్ చేసి గెలుపొందాడు**

**ఉద్యోగాలిప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేశాడు**

**మంత్రి పొన్నంకు వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్**

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలు తనను గెలిపించకుంటే తన శవయాత్రకు వచ్చి పాడె మోయాలని బ్లాక్‌మెయిల్ చేసి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచానడని, బ్లాక్ మెయిలర్‌వి అయి ఉండి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ కోటగిరి భూమాగౌడ్, మాజీ కార్పొరేటర్ మాచెర్ల ప్రసాద్ గౌడ్ అన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తా అని ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన చరిత్ర నీదని దుయ్యబట్టారు. 'నువ్వు ఇలాగే మాట్లాడితే నిన్ను పాడి కౌశిక్ రెడ్డి కాదు.. పాడే కౌశిక్ రెడ్డి అని పిలవాల్సి ఉంటుంది' అని హెచ్చరించారు. కరీంనగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మీద కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించారు. రామగుండం ఎన్టీపీసీ నుంచి ఫ్లై యాష్ (బూడిద) రవాణా విషయంలో పెద్ద కుంభకోణం జరుగుతోందని కౌశిక్ పొన్నం, వారి కుటుంబ సభ్యులుపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో 50 లక్షలు వరకు రోజు ముడుపులు ముడుతున్నాయని, దీనిలో పొన్నం ప్రభాకర్ అన్న కొడుకు అనూప్ వసూలు చేస్తున్నారని పూర్తిగా సత్యదూరమైన ఆరోపణలు చేస్తూ ఒక గౌడ బిడ్డ బహుజన బిడ్డ, ఒక బీసీ నేత ఎదుగుతుంటే ఓర్వలేక నిరాధారమైన ఆరోపణ చేస్తూ బట్ట కాల్చి మీదే ఇస్తున్నాడని విమర్శించారు. వాటిని నిరూపించాల్సిన బాధ్యత కౌశిక్ పై ఉందని, లేదంటే పొన్నం, ఆయన కుటుంబ సభ్యులకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హుజురాబాద్‌లో తిరగనిచ్చేది లేదని అన్నారు. ప్రెస్‌మీట్లో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు పంజాల వెంకటేశ్వర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బత్తిని చంద్రయ్య, కరీంనగర్ గౌడ సంఘం డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ దూలం అంజయ్య, తాళ్లపల్లి సంపత్ గౌడ్, కొత్తపల్లి గౌడ సంఘం మండల ప్రెసిడెంట్ పురుషోత్తం, సుగుణాకర్ గౌడ్, ఆసీస్ గౌడ్, పురుషోత్తం, పంజాల విజయభాస్కర్, బుర్ర అనిల్ గౌడ్, మాచర్ల అంజయ్య, రాచకొండ రవీందర్ గౌడ్, బి.నరేష్ గౌడ్, బి.కనకయ్య గౌడ్, జక్కుల మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

# నిరుపేదకు ఆర్థిక సహాయం అందజేత



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** దేశరాజుపల్లి గ్రామం, రామడుగు మండలానికి చెందిన గజ్జల రవి తనకు చిన్నప్పుడే నాన్నను కోల్పోయాడు. అప్పటి నుండి అన్నీ తానై వాళ్ల అమ్మ గజ్జల రాజమణి కుటుంబ భారం మోస్తోంది. కూతురిని, ఇద్దరు కొడుకులను పోషించేది. కూతురికి కష్టపడి పెళ్లి చేసింది. పెద్ద కొడుకు రాజు తల్లికి సహాయంగా ఉంటూ జీవనోపాధి కోసం ఎడారి దేశానికి వెళ్లగా కాలం కాటు వేసి ప్రమాదవశాత్తు 4 అంతస్తుల భవనం పైనుండి పడిపోయి వెన్నెముక విరిగింది. దీంతో మంచానికే పరిమితమై సంవత్సరం తరువాత కన్నుమూశాడు. అప్పటి నుండి కష్టాలలో ఉన్న కుటుంబాన్ని రవి కూలీనాలి చేసుకుంటూ నెట్టుకొస్తున్నాడు. ఈ సమయంలో విధి మళ్ళీ తనని చిన్నచూపు చూసింది. రెండు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదం జరిగి తన కాళ్లకి తీవ్ర గాయాలై ఒక కాలు పూర్తిగా పని చేయకుండా విరిగిపోయింది. ఉన్న కాస్త భూమి అమ్మి రెండు మూడు ఆపరేషన్లు చేసినా ఫలితం లేకుండా పోయింది. ఇక మంచానికే పరిమితమైపోయి ఉండగా వయసు మీద పడిన అతని తల్లి అంతా తానై సేవలు చేస్తున్నారు. ఈనెల 2న తల్లి అనారోగ్యంతో చనిపోయింది. పేద దుస్థితిలో, కదలలేని పరిస్థితి, కనీసం ఓదార్చే వారు లేక, ఒంటరిగా మిగిలిపోయి శూన్యంలోకి నెట్టివేయబడ్డ తన జీవితాన్ని ఎలా గడపాలో తెలియక దయనీయమైన స్థితిలో ఉన్న విషయాన్ని స్థానికులు రుద్రారం ఎంపిటిసి గుజ్జం దేవిక రాజశేఖర్‌కు తెలిపారు. ఎంపిటిసి దాతల సహకారం కోరడంతో రూ. 42,000 జమయ్యాయి. వాటిని రవికి అందజేశారు. కార్యక్రమంలో చిలుమల శ్రీను, నాగం మోహన్, చిలుముల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు ప్రమాణ స్వీకారంలో సిరిసిల్ల నాయకులు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** విజయవాడ గన్నవరంలో నారా చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు మోతె రాజిరెడ్డి పాల్గొన్నారు. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, రాష్ట్ర కార్యదర్శి చౌట గణేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలకులపల్లి జయేందర్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి చౌహాన్ పృథ్వీరాజ్ తదితరులు ఉన్నారు.



# ప్రారంభమైన పాఠశాలలు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** వేసవి సెలవుల అనంతరం బుధవారం బెజ్జంకి మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పునః ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి పావని విలేకరులకు తెలిపారు. మండలంలో 20 ప్రాథమిక పాఠశాలలు, 10 ఉన్నత పాఠశాలలు, 2 యుపిఎస్‌లు, ఒక కేజీబీవీ, మరొక మోడల్ స్కూల్ ఉన్నాయి. ఆ పాఠశాలల్లో సుమారు 2400 పైబడి విద్యార్థులు నమోదు అయ్యారు. ప్రభుత్వ పాఠశాలలు పిల్లలందరికీ ఉచిత పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను ఈరోజు ఇవ్వడం జరిగింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వాటిని పంపిణీ చేశారు.

**పువ్వులు, చాక్లెట్లతో స్వాగతం**

నూతన విద్యా సంవత్సరం ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులను ఆకట్టుకునేలా చేసే ప్రయత్నంలో భాగంగా బెజ్జంకి మండలంలోని కల్లేపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పూలతో, చాక్లెట్లతో స్వాగతం పలికినారు. ఈ నూతన ఒరవడి ప్రయత్నం అందర్నీ ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నజీర్, గిరిబాబు, మీసాల రమేష్, నరసింహా రెడ్డి పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీటీసీ ఎలుక లత దేవయ్య ఆధ్వర్యంలో ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటుగా , ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామంచ రవీందర్, ఉపాధ్యాయులు తిరుపతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కొనలేమంటున్న వినియోగదారులు

### గతంతో పోలిస్తే 50శాతం పెరుగుదల

# భగ్గుమంటున్న కూరగాయలు



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** నిత్యావసర వస్తువులు ఇప్పటికే పెరిగి సామాన్యులు కొలులేని పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో వాటితో పాటు, తాము ఉన్నామంటూ కూరగాయల ధరలు సైతం భగ్గుమనే స్థాయికి చేరుకున్నాయి. గతంతో పోలిస్తే ఒకటి రెండు కూరగాయలు ధరలు మినహాయిస్తే 50 శాతం పైగానే పెరుగుదల నమోదు చేసుకుంటున్నయి. ఇదిలా ఉంటే అమ్మకం దారులు సైతం తాము కిలోకి 10 నుండి 20 రూపాయల వరకు ఎక్కువ తీసుకుని అమ్ముతున్నామె తప్ప, తమకు హెూల్ సేల్ గా ఇచ్చే అమ్మకందారులు, చెప్పిన రేట్లు ఇచ్చి తప్పనిసరిగా కొనాల్సివస్తి వస్తుందని చెబుతున్నారు. వారసంతలో సైతం అమ్మకాలు సరిగా లేక కొందరు దుకాణాల దారులు రావటం లేదు. గతంలో 200 రూపాయలతో వారం రోజుల వరకు సరిపడే కూరగాయలు వచ్చేవని నేడు మాత్రం 500 రూపాయలు పెట్టినా వారం రోజులకు సరిపడే కూరగాయాలు రావడంలేదని పలువురు వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా కొన్ని రకాల కూరగాయలు తప్ప, మిగతా కూరగాయల రేట్లు అన్ని బగ్గుమంటున్నాయని చెప్పక తప్పదు. ఎన్ని రకాల కూరగాయలు కొన్నా తప్పనిసరిగా టమాటా కొనాల్సిందే. అసలు టమాటా కొనని వినియోగదారుడు ఉండడు అని చెప్పక తప్పదు. కూరగాయల రారాజుగా చెప్పబడే టమాటా గతంలో కిలో 40 రూపాయలు ఉండగా ప్రస్తుతం 100శాతానికి పైగా పెరిగి 60 నుండి 80 రూపాయల వరకు ధర పలుకుతుంది. క్యారెట్ 40 రూపాయల నుండి 80 రూపాయల వరకు, బీరకాయ 50 రూపాయల నుండి 90 రూపాయల వరకు చేరుకుంది. ఇక దొండకాయ మాత్రం 70 రూపాయల నుండి 10, 15 రూపాయలు తగ్గింది. ఇక 40 రూపాయలు ఉన్న క్యాబేజీ 60 నుండి 70 వరకు, క్యాప్సికం 45 రూపాయల నుండి 75 రూపాయల వరకు చేరుకుంది. బెండకాయ 40 రూపాయల నుండి 70 రూపాయల వరకు, ఉల్లిగడ్డ 30 రూపాయల నుండి 50 రూపాయల వరకు, ఎల్లిగడ్డ 120 రూపాయల నుండి 200 పైగా పెరిగింది. అలాగే అల్లం వంద రూపాయలు నుండి ఏకంగా 220 వరకు, మిర్చి 20 రూపాయలు నుండి 120, 140 రూపాయల వరకు దొరుకుతున్నాయి. అన్నీ వేసి చూడు నన్ను వేసి చూడు అనే కొత్తిమీర, అలాగే ఆకుకూరలు సరిగా దొరకక కొట్టడం లేదని, దొరికిన కొనేటట్టు లేదని పలువు వినియోగదారులు వాపోతున్నారు. ఇక వేసవి తాపం తీర్చుకోవడానికి కొబ్బరి బొండం తాగుదామంటే 20 రూపాయలు ఉన్న కొబ్బరి బొండం 40 నుండి 50 రూపాయలకు దొరుకుతుంది. ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో పాటు కూరగాయల ధరలు సైతం ఈ విధంగా పెరిగితే సామాన్యుల జీవన విధానం తలకిందులు కాక తప్పదని దీనిపై ప్రభుత్వం దృష్టి సాధించాలని పలువురు కోరుతున్నారు.

**నిత్యావసర వస్తువుల ధరలు సైతం రెట్టింపు**

పలు కిరాణా దుకాణాలలో నిత్యవసర వస్తువుల సరుకుల ధరలు సైతం సామాన్యుడికి ముచ్చెమటలు పుట్టిస్తున్నాయి. ప్రతినిత్యం వంటగదిలో ఉండాల్సిన వస్తువులు సైతం అందనంత దూరంలో ఉన్నాయి. గత నెల రోజుల క్రితం వరకు 100 గ్రాముల జీలకర్ర ధర 40 రూపాయలు ఉండగా, ఇప్పుడు అది 60 రూపాయల పైబడి పోయింది. పప్పు దినుసుల ధరలు కూడా కిలోకు 20 నుండి 40 రూపాయల వరకు పెరిగిపోయాయి.

**అకాల వర్షాల వల్ల తగ్గిన ఉత్పత్తి**

ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటలకు నష్టం కలగడం వలననే కూరగాయలు, ఆకుకూరల ధరలు పెరినాయని కూరగాయల వ్యాపారులు చెబుతున్నారు. గత నెల క్రితం రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలతో పలు పంటలు దెబ్బతిని, ఉత్పత్తి భారీగా తగ్గిపోయింది. దీనితో పంట కొరత ఏర్పడడంతో ధరలు అమాంతం ఆకాశాన్ని అంటుతున్నాయని కూరగాయల విక్రయదారులు చెబుతున్నారు. కొద్దిగా ఎండలు తగ్గటంతో ఇప్పుడిప్పుడే వేసిన కూరగాయల పంటలు చేతికి రాలేదు. మరో నెల రోజుల వరకు ఆ పంటలు చేతికి అందే సమయం వస్తుందని, అప్పటివరకు కూరగాయల ధరలు ఇలాగే ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

### తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోనె అశోక్



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వాలు విద్యార్థుల విద్యను నిర్లక్ష్యం చేశాయని, కళాశాలలకు చెల్లించవలసిన ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే చెల్లించాలని తెలంగాణ యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోనె అశోక్ డిమాండ్ చేశారు. గడిచిన మూడు సంవత్సరాల నుండి చెల్లించకపోవడంతో సుమారు 7వేల కోట్లకు పైన బకాయిలు పేరుకుపోయాయని, విద్యార్థులను ఆయా కళాశాలల యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే ఆ బకాయిలను చెల్లించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.

# చట్టాలను ఉల్లంఘిస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** జాతీయ బీసీ విద్యార్థి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో కరీంనగర్ డీఈఓ కార్యాలయంలో విద్య అధికారి సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. విద్యాహక్కు చట్టాలను ఉల్లంఘించి నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని అధిక ఫీజులు వసూలు చేస్తూ ఎల్‌కేజీ నుంచి మొదలు పెడితే లక్షల కొద్ది ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మలిచి స్కూల్‌లలో పుస్తకాల పేరిట యూనిఫాంలో పేరిట అనేక విధాలుగా తల్లిదండ్రుల నుంచి దోపిడి చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రుల రక్తం తాగుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థల పైన చర్యలు తీసుకొని వాటి అనుమతిని రద్దు చేయాలన్నారు. కనీస అర్హతలు లేకుండా నడుపుతున్నటువంటి అనుమతి ఉన్న పాఠశాలల అనుమతిని రద్దుచేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు రవి యాదవ్, ప్రణీత్ సురేష్ చరణ్ శివ పాల్గొన్నారు.

# పొన్నంకు కౌశిక్ క్షమాపణలు చెప్పాలి



**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, కరీంనగర్:** బిసి కులానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ బూడిద రవాణాలో అనేక అవినీతి అక్రమాలు పాల్పడినట్లు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని, ఒకవేళ మంత్రి స్వయంగానే ఈ బూడిద సంబంధించిన వ్యవహారంలో ఎలా సంబంధం ఉంటుందని, ఒకవేళ అవినీతి అక్రమాలకు పాల్పడినట్లయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని, బీసీ కులానికి చెందిన మంత్రిని రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు అగ్రవర్ణ నాయకుల కుట్రనే అని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కేశిపెద్ది శ్రీధర్ రాజు అన్నారు. బుధవారం నగరంలో నిర్వహించిన బీసీ సంఘా ల సమావేశంలో మాట్లాడుతూ గతంలో ఈ బూడిద రవాణాలో అక్రమాలు జర గలేదా అప్పుడు జరిగిన విషయాలు గుర్తుకు రాలేదా కేవలం బిసి నాయకుడు మంత్రిగా ఉన్నప్పుడు ఎదుగుదలను చూసి ఓర్వలేక ఇలాంటి ఆరోపణలు పాల్పడుతున్నారు ఒకవేళ అక్రమాలు జరిగినట్లయితే అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు. విచారణ కోసం ఎందుకు డిమాండ్ చేయలేదు కేవలం లేనిపోని ఆరోపణ చేస్తూ బీసీలను కించపరుస్తూ రాజకీయంగా ఎదగకుం డా కుట్రలు పండుతున్నారు జనాభాలో 50శాతానికి పైగా ఉన్న బీసీలందరూ దీనిపై ఖండించాలని కోరారు. ఇప్పటి కైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మంత్రిపై ఆరోపణలు మాని వెంటనే క్షమాపణ చెప్పాలని బీసీ సంఘాల పక్షాన డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ మియాపూర్ రవీంద్ర చారి పడగంటి హనుమంతు పెన్ తోట శ్రీనివాసు జెట్టి శ్రీనివాస్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి తప్పని గండం
- సుడా చైర్మన్ పదవిపై సర్వత్రా ఉత్కంఠ
- నియామకం చేసినా జీవో ఇవ్వని ప్రభుత్వం
- కోమటిరెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్న పొన్నం
- పురుమల్ల సైతం నరేందర్ రెడ్డిపై ఫిర్యాదు
- క్యాన్సిల్ చేయాలంటూ సీఎంకు రెక్వెస్ట్
- త్వరలోనే వెలువడనున్న నామినేటెడ్ జీవో
- ప్రభాకర్ అనుచరుడికే చైర్మన్ గిరి..?

# ఉండేనా.. ఊడేనా..!



(తెలంగాణ క్యాపిటల్ బ్యూరో, కరీంనగర్)

గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులను ప్రకటించింది. ఆ నామినేటెడ్ పదవులు కాస్త జిల్లా కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి రాజేసింది. అధిష్టానం ప్రకటించిన పదవులు నేతల మధ్య చిచ్చు రేపాయి. మొదటి నుంచి పార్టీని పట్టుకొని ఉన్న తమకు పదవులు వరిస్తాయని ఆశపడిన వారి పేర్లు జాబితాలో లేకపోవడంతో ఇప్పటికీ అసహనంతో ఉన్నారు. ఈ విషయమై ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ ద్వారా, కాంగ్రెస్ అధిష్టానం వద్దకు నేరుగా వెళ్లి ఇప్పటికే చాలా మంది జిల్లా నేతలు ఫిర్యాదు చేశారు. వారిలో ముఖ్యంగా టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ అధిష్టానానికి లేఖ రాయగా.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ గతంలో ఏకంగా హైదరాబాద్‌కు వెళ్లి సీఎంను, అధిష్టానం ముఖ్యనేతలను కలిసి ఫిర్యాదు చేశారు. కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి పదవి ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. మరోవైపు.. కార్పొరేషన్ పదవుల విషయంలో జిల్లా మంత్రిని అయిన తనకు తెలియకుండా.. ఇతర జిల్లా నేతలు చక్రం తిప్పడంపై మంత్రి పొన్నం కాంగ్రెస్ పెద్దలపై గుస్సా అయ్యారు.

## నరేందర్ రెడ్డి టార్గెట్‌గా పురుమల్ల ఫిర్యాదులు

కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గం పరిధిలో కొన్నాళ్లుగా పురుమల్ల వర్సెస్ నరేందర్ రెడ్డి అన్నట్లుగా రాజకీయం సాగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో చివరి నిమిషంలో అధిష్టానం బొమ్మకల్ సర్పంచ్ అయిన పురుమల్ల శ్రీనివాస్‌కు కరీంనగర్ టికెట్ కేటాయించగా.. దానిని పలువురు కాంగ్రెస్ నేతలు వ్యతిరేకించారు. ముఖ్యంగా కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ వర్గం డీసీసీ కార్యాలయం ఎదుట ఏకంగా ఆందోళనకు దిగింది. పురుమల్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే టికెట్‌కు అర్హుడు కాదంటూ అతనిపై ఎన్నో ఆరోపణలు చేశారు. ఈ క్రమంలో నరేందర్ రెడ్డిని నేరుగా కలిసిన పురుమల్ల శ్రీనివాస్ తనకు సహకరించాలని కోరారు. ఆ తరువాత ఇద్దరు కూడా అంటిముట్టన ట్లుగానే వ్యవహరించగా.. అసెంబ్లీ ఫలితాల్లో కరీంన గర్ నియోజకవర్గంలో శ్రీనివాస్ మూడో స్థానంలో నిలిచారు. ఆ తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ఉమ్మడి జిల్లాలో నాలుగు సీట్లు మినహా మిగితా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందడం హస్తానికి బలం చేకూర్చింది. ఈ క్రమంలో పురుమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం అనుచరుడిగా కొనసాగుతూ వస్తున్నారు. తదనంత రం ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కొందరు ఇతరులకు సహాయం చేశారంటూ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావుపై పలు ఆరోపణలు చేశారు. ఎన్నికల సమయంలో తనకు సహకరించాలంటూ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి, రోహిత్ రావులకు రూ.20 లక్షల చొప్పున డబ్బులు సైతం ఇచ్చినట్లు పురుమల్ల అధిష్టానానికి ఫిర్యాదు సైతం చేశారు. కార్పొరేషన్ పదవుల్లో నరేందర్ రెడ్డికి సుడా చైర్మన్ కేటాయించడంపై ఆయన మరోసారి గుస్సా అయ్యారు. ఎన్నికల్లో తన ఓటమి కోసం ఇతర పార్టీలకు సహకరించిన వారికి ఎలా పదవులు ఇస్తారని అధిష్టానానికి వినతిపత్రం అందించారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోయేలా చేసి పార్టీకి నష్టం చేకూర్చారని పార్టీ పెద్దలకు చెప్పినట్లు తెలిసింది.

## మంత్రి పొన్నం ఫైర్

కార్పొరేషన్ పదవులు అంటే కాంగ్రెస్ అధిష్టానం సీఎం, మంత్రులు కలిసి తీసుకోవాల్సిన నిర్ణయం. ఎవరికి ఏయే పదవులు ఇవ్వాలి..? ఎవరెవరు దేనికి అర్హులు..? తేల్చాల్సిన బాధ్యత జిల్లా మంత్రులపై ఉంటుంది. అయితే.. కరీంనగర్ జిల్లాకు సంబంధిం చి కార్పొరేషన్ పదవుల విషయంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాకు కేటాయించిన మూడు పదవుల్లో కరీంనగర్ సుడా చైర్మన్ పదవి విషయం అసలు తన దృష్టికే రాలేదని పొన్నం తన సహచరు లతో వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ నియామ కంలో జిల్లా మంత్రి కాకుండా ఇతర జిల్లాలకు చెందిన ముఖ్యనేతలు ఎలా జోక్యం చేసుకుంటారని అధిష్టానాన్ని ప్రశ్నించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

## ఆలోచనలో అధిష్టానం

ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన నామినేటెడ్ పదవులకు బ్రేక్ పడింది. వివిధ కార్పొరేషన్లకు పేర్లను ప్రకటించినప్పటికీ జీవోను మాత్రం విడుదల చేయలేదు. దానికితోడు ఆశావహుల నుంచి వ్యతిరేకత రావడంతో ప్రభుత్వం సైతం వెనక్కి తగ్గింది. అయితే.. ప్రస్తుతం ఎన్నికలు ముగిశాయి. మళ్లీ నామినేటెడ్ సందడి నెలకొంది. ఈ క్రమంలో గతంలో ప్రకటించిన వారి పేర్లలో కొంత మందిని పక్కన పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. కొందరి నియామకంపై పార్టీకి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో ఆ చైర్మన్లపై పూర్తిస్థాయిలో విచారించి తదుపరి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. పార్టీలోని ఓ ముఖ్య నేత సమాచారం ప్రకారం.. 33 మంది చైర్మన్ల లిస్టులో చాలా వరకు మార్పులు ఉంటాయనే అభిప్రాయాన్ని చెప్పారు. ఒకవేళ ఇదే జరిగితే ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ప్రకటించిన మూడు నామినేటెడ్ పోస్టుల్లోనూ మార్పులు తప్పవంటూ తెలుస్తోంది. ముఖ్యంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని సుడా చైర్మన్ పదవి నుంచి తప్పిస్తారని టాక్ నడుస్తోంది.



ముందుమాట



ముందుమాట

# పాఠ్యపుస్తకాలలో మారని ముఖ్యమంత్రి పేరు

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, బెజ్జంకి:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచిపోతున్న బుధవారం విద్యార్థులకు పాఠశాలల పున:ప్రారంభం దృష్ట్యా ఇచ్చిన ఉచిత పాఠ్యపుస్తకాలలో నేటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఉండడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇది మన రాష్ట్ర విద్యాశాఖ తీరని పలువురు విమర్శిస్తున్నారు. వివరాల్లోకి వెళితే 6 నుండి 10వ తరగతి వరకు గల తెలుగు పాఠ్యపుస్తకాలలో ముందుమాట అనే పేజీ లో చివరి పేరాలో మాత్రం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి, విద్యాశాఖ పూర్వపు మంత్రులు జి జగదీశ్వర్ రెడ్డి, కడియం శ్రీహరి, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, పాఠశాల విద్యాశాఖ పూర్వపు సంచాలకులు ఎన్ జగదీశ్వర్, ప్రస్తుత సంచాలకులు టి.చిరంజీవులు, ప్రభుత్వ సలహాదారులు కెవి రమణాచారికి , ప్రత్యేక ధన్యవాదాలు అని ప్రచురించటం జరిగింది. అలాగే కింద తేదీని 05-12-2022 అని పేర్కొన్నారు. ఇలా ప్రచురితమైనవే రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు విద్యార్థులకు అందజేసినారు. ముందుమాటలో ముఖ్యమంత్రి పేరు, అధికారుల పేరు, ఆయా సంవత్సరాలను అనుసరించి మార్చాల్సి ఉండాలి. అది జరగలేదు. ఇది మన ఎస్ సీ ఆర్ ఈ సి టి వారి నిర్వాకం అని పలువురు విమర్శిస్తున్నారు. ఆ పేజీని చింపివేసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందించాలని కొన్నిచోట్ల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయుల కు మౌఖికంగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. ఆ పేజీని తీసివేస్తే ఆ పేజీ వెనుక వైపు ఉన్న ప్రతిజ్ఞ, జాతీయ గీతం కూడా లేకుండా పోతుంది. మరి.. ఎలా అని ఇంకొందరు అంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ తీరు మారుతుందా లేదా వేచి చూడాల్సిందే.




# పాఠశాలను సందర్శించిన జాయింట్ డైరెక్టర్




**తెలంగాణ క్యాపిటల్ న్యూస్, సిరిసిల్ల:** సిరిసిల్ల అర్బన్ పరిధిలోని చంద్రంపేట ఉన్నత పాఠశాలను ఈ రోజు సమగ్ర శిక్ష జాయింట్ డైరెక్టర్ పి రాజీవ్ కుమార్ సందర్శించారు.. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేసారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, నోట్ బుక్స్ మరియు యూనిఫామ్స్ పంపిణ్బీశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనమాల శ్రీనివాస్,ఏసీజీఇ వేంకటేశ్వర్ రావు, స్టేట్ ఆర్పీ మనోహర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

TELANGANA CAPITAL
cinema



# తాన్యా.. ఫ్యాన్స్ ఫిదా..

తాన్య చౌదరి ఒక ప్రముఖ మోడల్, బ్లాగర్ మరియు సామాజిక కార్యకర్త. ఆమె స్టైలిష్ దుస్తులను మరియు రోజువారీ ప్రయత్నాలను తన విస్తారమైన ఇన్‌స్టాగ్రామ్ ప్రేక్షకులతో తరచుగా పంచుకుంటుంది. తన అద్భుత మైన లుక్స్, స్టైల్ మరియు ప్రకాశవంతమైన అందానికి పేరుగాంచిన తాన్యాకు భారతదేశంలోనే కాకుండా గల్ఫ్ దేశాలలో కూడా ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ ఫ్యాషన్ ప్రేరణ యొక్క నిధి, ఇక్కడ ఆమె ఫిజియోథెరపిస్ట్‌గా తన వృత్తిపరమైన నైపుణ్యంతో స్టైలింగ్ పట్ల తనకున్న అభిరుచిని అందంగా మిళితం చేసింది. ఇటీవల తన మచ్చలేని ఉనికి మరియు పాపము చేయని ఫ్యాషన్ సెన్స్‌తో తన అభిమానులను మంత్రముగ్ధులను చేస్తూ సోషల్ మీడియాలో తన ఆకర్షణీయమైన ఫోటోను పంచుకుంది. తన తాజా ఇన్‌స్టాగ్రామ్ చిత్రంలో, తాన్య ఒక సుందరమైన రాతి బీచ్‌లో కూర్చుంది. ట్రెండీ వైట్ బ్రాలెట్ మరియు స్టైలిష్ స్ట్రిప్డ్ షార్ట్‌లను ధరించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది.